నేడు అంగన్‌వాడీల చలో హైదరాబాద్

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 18: హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించే అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు కె.ఉన్నికృష్ణన్ పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం బంద్ చేస్తున్నామని గురువారం కలెక్టరేట్‌లో వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జీఓ నంబర్ 10ని రద్దు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంచాలని, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తు కొత్త జీఓను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్(సీఐటీయు) జిల్లా అధ్యక్షురాలు సునీత, కార్యదర్శి శోభారాణి, కోశాధికారి బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

పీర్జాదిగూడ, జూలై 18: పీర్జాదిగూడ కార్పొరేషన్ 19వ డివిజన్ బ్యాంక్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీపోచమ్మ ఆలయ ప్రారంభోత్సవం, దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలంకారం, యంత్ర ప్రతిష్ఠ, ఆరగింపు, తీర్థప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ వెంకట్‌రెడ్డి, నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

కత్తితో సంచరిస్తున్న యువకుడి అరెస్టు

కాప్రా, జూలై 18: కత్తితో సంచరిస్తున్న వ్యక్తిని నాచారం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బుధవారం మొహర్రం సందర్భంగా ఎస్ఐ మైబెల్లి ఆధ్వర్యంలో సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా నాచారం వైజయంతి థియేటర్ వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా ఉండి, పారిపోతుండగా పట్టుకొని తనిఖీ చేస్తే అతని వద్ద ఒక కత్తి లభించింది.అతడిని విచారించగా తన పేరు షైక్ పర్వీజుద్దీన్(21) అని నాచారం ఇందిరానగర్ కాలనీవాసిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా కత్తిని కలిగి ఉండటంతో అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

డివిజన్‌ను నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

కాప్రా, జూలై 18: డివిజన్‌ను నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఆ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్‌ముదిరాజ్ తెలిపారు.డివిజన్ పరిధిలోని నవోదయనగర్ కమ్యూనిటీహాలు వద్ద కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఎల్ఆర్ఎస్ విద్యుత్ స్తంభం పనులను కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకులు గురువారం పర్యవేక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్‌ముదిరాజ్, బాలేందర్, రాజ్‌కుమార్,నర్సింగ్‌నేత,కుమార్,సంతోష్, నరేష్, శ్రీనివాస్, అంబిక పాల్గొన్నారు.

23, 24 తేదీల్లో ఉచిత దంతవైద్య శిబిరం

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 18: కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద గల ఆమోర్ ఆసుపత్రిలో ఈ నెల 23, 24 తేదీల్లో సింగరేణి విశ్రాంత ఉద్యోగ దంపతులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి వేణుమాధవ్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండురోజుల పాటు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, 040-66069999, 9848123822 ఫోన్ నంబర్‌కు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. వైద్యపరీక్షలకు వచ్చే వారు సీఐఆర్ఎంఎస్ మెడికల్ కార్డు తీసుకొని రావాలని సూచించారు.

యువకుడు అదృశ్యం

నాగేశ్ (ఫైల్)

మల్కాజిగిరి, జూలై 18: మతిస్థిమితంలేని యువకుడు అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... ఉత్తంనగర్‌కు చెందిన నాగేశ్ (37) కొంత కాలంగా మతిస్థిమితం లేక చికిత్సపొందుతున్నాడు.గురువారం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు రాత్రికి ఇంటికి రాలేదు. దీంతో ఆయన కోసం కుటుంబ సభ్యులు అంతటా వెతికినా ఆచూకీ దొరక లేదు. భార్య స్వరూప పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అమరవీరులకు నివాళి

మల్కాజిగిరి, జూలై 18: పేదల హక్కుల కోసం పోరాడి అమరులైన వారు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిలో ఉంటారని అమరుల బంధుమిత్రుల సంఘం నాయకులు అన్నారు. గురువారం అల్వాల్ సర్కిల్ సుభాష్‌నగర్‌లోఅమరుల బంధుమిత్రుల సంఘం 22వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్తూపం వద్ద నాయకులు నివాళులర్పించారు.కార్యక్రమంలో పద్మకుమారి, అంజమ్మ, సత్య, శాంత, భవాని, ఉష తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో ప్రజాపాలన అస్తవ్యస్తం

బాధిత కుటుంబసభ్యులను వీడియోకాల్‌లో పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

- పరిపాలనలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం
- కుక్కల దాడిలో బాలుడి మరణించడం బాధాకరం
- బాధిత కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటాం
- మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

జవహర్‌నగర్, జూలై 18: జవహర్‌నగర్‌లో ప్రజా పాలన అస్తవ్యస్తమైందని, కుక్కలదాడిలో బాలుడు మరణించడం బాధగా ఉందని, పరిపాలనలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, బాధిత కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో కుక్కల దాడిలో మృతి చెందిన బాలుడు విహాన్ కుటుంబసభ్యులకు గురువారం వీడియోకాల్ చేసి ఎమ్మెల్యే మల్లారెడ్డి పరామర్శించి, సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కనిపిస్తుంది తప్పితే కాంగ్రెస్ పాలనలో కొత్తగా ప్రగతి ఏమీ లేదని, కార్పొరేషన్‌లో కుక్కల నుంచి ప్రజలకు విముక్తి కల్పించేందుకు కార్యాచరణ ప్రారంభించామని అన్నారు. కూడలి ప్రదేశాల్లో చెత్తను వేయరాదని, మున్సిపల్ అధికారులు కట్టుదిట్టమైన చర్యలకు పూనుకోవాలని సూచించారు. బాలుడు విహాన్‌ను కుక్కలు పీక్కుతినడం యావత్ సమాజాన్ని కంటతడి పెట్టించిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డి సమక్షంలో బాధిత కుటుంబసభ్యులకు మాజీ మేయర్ మేకల కావ్య రూ. 20వేలు, కార్పొరేటర్ నిహారికగౌడ్ రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్లు శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, సంగీతారాజశేర్, బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, నాయకులు బాల్‌రాజ్, ప్రసాద్, నర్సింహాయాదవ్, సాధిక్, రాజు, రఫిక్, మహేశ్, డివిజన్ అధ్యక్షుడు మహేందర్‌యాదవ్, నర్సింహా, కాలనీవాసులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ప్రగతికి కలిసికట్టుగా పనిచేద్దాం..

కౌన్సిల్ సమావేశంలో మ్మెల్యే చామకూర మల్లారెడ్డి

జవహర్‌నగర్, జూలై 18: కార్పొరేషన్ ప్రగతికి కలిసికట్టుగా పని చేద్దామని, మరోసారి పాదయాత్ర చేసి సమస్యలకు పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ శాంతి అధ్యక్షతన గురువారం అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ జవహర్‌నగర్‌లో ప్రతి బస్తీలో పారిశుధ్యం పడకేసిందని, గంజాయి, కుక్కల బెడదతో ప్రజల్లో అభద్రతాభావం ఉన్నారని అన్నారు. సీజనల్ వ్యాధులు సంభవించే కాలంలో అధికారులు సెలవులు పెడుతూ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బోనాల పండుగకు రూ.30లక్షలు, ప్రతి కాలనీలో కుక్కల బెడదను తగ్గించేందుకు రూ. 50లక్షల నిధులు కేటాయించాలని చెప్పారు. జవహర్‌నగర్‌లో కలియతిరిగి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపేలా చేస్తానని హామీ ఇచ్చారు. కుక్కల దాడిలో మరణించిన బాలుడి కుటుంబానికి ఆసరయ్యేలా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి, ఆర్ఓ ప్రభాకర్‌యాదవ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, మాజీ మేయర్ మేకల కావ్య, కార్పొరేటర్లు, కోఆప్షన్‌సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేయర్ శాంతి

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 18: అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌కుమార్ హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలో అనుమతి లేకుండా నిర్మించిన ఐదు అక్రమ నిర్మాణాలను గురువారం కూల్చివేయించారు. కార్యక్రమంలో అధికారులు కావ్య, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను ఉపేక్షించం

శామీర్‌పేట,జూలై 18: అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని తూంకుంట మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్‌గోపాల్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎంఎం రెడ్డి కాలనీలో పబ్లిక్ రోడ్డుపై అక్రమంగా నిర్మించిన షెడ్లను గురువారం తొలగించారు. డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ టీమ్, పోలీసుల సహకారంతో రోడ్డుపై ఉన్న అక్రమ షెడ్డును తొలగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశానికి గడువు పెంపు

శామీర్‌పేట: ఐటీఐలో ప్రవేశాల దరఖాస్తుల గడువు పెంపుపై గురువారం శామీర్‌పేట ప్రభుత్వఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ వి. లలిత ప్రకటన విడుదల చేశారు. 2024 విద్యాసంవత్సరానికి ఐటీఐలో రెండో విడుత ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరించుటకు ఈనెల21వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు తెలిపారు. కళాశాలలో ఎలక్ట్రిషియన్, ఫిటర్, కోపా కోర్సులు అందుబాటులో ఉన్నాయని,ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 21 వరకు www.iti. telangana.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోచ్చున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జూలై 18: బోయిన్‌పల్లిలోని క్యాంప్‌కార్యాలయంలో మల్కాజిగిరి డివిజన్‌కు చెందిన లక్ష్మికి రూ.1.50లక్షలు, నరేందర్‌కుమార్‌కు రూ.60వేలు, సాకేత్‌కుమార్‌కు రూ. 24.500లు సీఎంఆర్ పత్రాలను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, జనార్దన్, సూరి, బాలకృష్ణగుప్త తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరైతుకు రుణమాఫీ అందుతుంది:జేసీ



కీసర రైతు వేదికలో రుణమాఫీపై మాట్లాడుతున్న జేసీ విజయేందర్‌రెడ్డి

కీసర, జూలై 18: ప్రతి ఒక్క రైతుకు ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని జిల్లా రెవెన్యూ జేసీ విజయేందర్‌రెడ్డి తెలిపారు. కీసరలో రైతు వేదికలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జేసీ విజయేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొదటి విడుత కింద కింద రూ.1లక్ష రుణమాఫీ చేస్తుందని, బ్యాం కుల్లో రుణాలు తీసుకున్న ప్రతి రైతులకు రుణమాఫీ అందుతుందని, ఈ విషయంలో బెంగపడాల్సిన అవసరం లేదన్నారు.

కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ పూర్ణిమ, ఎంపీడీవో గ్యామా, ఏపీ మాధవిలత, పీఏసీఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి,వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయాదవ్, నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, రమేశ్‌గుప్త పాల్గొన్నారు.

పీర్జాదిగూడ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం



కలెక్టర్ గౌతమ్‌కు కార్పొరేటర్లతో కలిసి అవిశ్వాస తీర్మానం నోటీసులు అందజేస్తున్న కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి,తదితరులు

పీర్జాదిగూడ, జూలై 18: పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డిపై డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం కార్పొరేటర్లు కలిసి జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు అవిశ్వాస తీర్మాన నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ దయాకర్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

చెరువులో కలువకుండా మురుగు నీటిని మళ్లిస్తాం..



చిన్నరాయుని చెరువు వద్ద మురుగ నీటి కాలువ నిర్మాణ స్థలాలను పరిశీలిస్తున్న అధికారులు

మల్కాజిగిరి, జూలై 18: చెరువులో మురుగు నీరు కలువకుండా నిర్మాణ చేపడతామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం అల్వాల్ డివిజన్ చిన్నరాయుని చెరువులో మురుగు నీరు కలువకుండా ఇరిగేషన్ అధికారులు సీవరేజీ డైవర్షన్ కోసం పెద్ద పైపుల వేయడానికి ఎఫ్‌టీఎస్ ఆర్ ఫ్లాట్స్ మార్గంలో నడుస్తున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డీఈ నరేంద్రకుమార్, ఏఈలు మణికంఠ, ఏఈ వృధ్వి, ఏఎంహెచ్ఓ మంజుల, మల్లేష్‌గౌడ్, కన్నగౌడ్, రాజు, గిరి, ప్రేమ్‌కుమార్, రహమత్ ఖాన్, సాజిత్, హరిబాబు, శ్రీధర్, ఉమేష్, గౌరీ శంకర్, వెంకటేష్, శ్రీనివాస్, రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం..

సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ సునీతయాదవ్

మల్కాజిగిరి, జూలై 18: ప్రజలకు మౌలిక వసతులుఉ కల్పిస్తామని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతయాదవ్ అన్నారు. గురువారం డివిజన్‌లో సీసీ రోడ్డు నిర్మాణపనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ మాదురిమ, సాయిబాబా, శివ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లోకి మార్చాలి



తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న ముదిరాజ్‌లు

కీసర, జూలై 18: కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అభయహస్తం ద్వారా ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తహసీల్దార్ అశోక్‌కుమార్‌కు మండల ముదిరాజ్‌లు కలిసి వినతిపత్రాన్ని అందించారు. గురువారం ఉదయం మండల ముదిరాజ్‌లంతా కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముదిరాజ్‌ల సుధీర్ఘకాల అకాంక్ష అయిన బీసీ-'డీ' నుంచి బీసీ-'ఏ' లో చేర్చి మన సీఎం రేవంత్‌రెడ్డి మాట నిలబెట్టుకోవాలని కోరారు. బీసీల కోసం బీసీ కమీషన్ ఏర్పాటుకు తగిన ఆదేశాలను జారీచేయాలని మండల తహసీల్దార్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో పలు గ్రామాల ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

మహిళలు స్వయం సమృద్ధిని సాధించాలి

ఘట్‌కేసర్,జూలై18: రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా సమృద్ధి సాధించాలని ఘట్‌కేసర్ కమిషనర్ ఎండీ సాబేర్ అలీ సూచించారు. గురువారం మున్సిపాలి కార్యాలయంలో మహిళా సంఘాల ప్రతినిధులతో చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు.

హరితహారం చరిత్రలో నిలిచిపోతుంది..

మైసమ్మగూడలో మొక్క నాటుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్

అలియాబాద్ రైతు వేదిక వద్ద మొక్క నాటి నీరుపోస్తున్న కలెక్టర్ గౌతమ్.

మేడ్చల్ రూరల్; జూలై 18: మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపట్టిన హరితహారం చరిత్రలో నిలిచిపోయిందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడలో గురువారం నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధిలో నిలిపిన మాజీ సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమంతో వృక్షసంపదను పెంపొందించారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పదేండ్లు పెద్ద ఎత్తున ఊరూరా ఏర్పాటు చేసిన నర్సరీలల్లో మొక్కలు పెంచి గ్రామాల్లో మొక్కలు నాటామన్నారు. తద్వారా వృక్షాలు పెరిగి నేడు ఫలితాలు అందుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. అనంరతం ఎంపీ ఈటల మాట్లాడుతూ ఇంటింటికి మొక్కలు నాటి తన ఆయన ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధిలో నిలిపిన మాజీ సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమంతో వృక్షసంపదను పెంపొందించారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పదేండ్లు పెద్ద ఎత్తున ఊరూరా ఏర్పాటు చేసిన నర్సరీలల్లో మొక్కలు పెంచి గ్రామాల్లో మొక్కలు నాటామన్నారు. తద్వారా వృక్షాలు పెరిగి నేడు ఫలితాలు అందుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. అనంరతం ఎంపీ ఈటల మాట్లాడుతూ ఇంటింటికి మొక్కలు నాటి తన వంతు కర్తవ్యంగా ప్రతి ఒక్కరు వాటిని పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పెంటయ్య, మల్లికార్జున్ ముదిరాజ్, హేమంత్‌రెడ్డి, బాల్‌రాజ్, సరస్వతి, హంసరాణి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

- **శామీర్‌పేట:** మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలోని రైతువేదిక వద్ద వన మహోత్సవంలో భాగంగా గురువారం ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మేరిరేఖ, అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. శామీర్‌పేటలోని నల్సార్ క్యాంపస్‌లో సీఆర్‌పీఎఫ్ అధికారులు, సిబ్బంది, స్కూల్ విద్యార్థులతో కలిసి నల్సార్ వైస్‌ఛాన్స్‌లర్ శ్రీకృష్ణదేవరావు, సీఆర్‌పీఎఫ్ అధికారి అనిల్‌మింజ్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో నల్సార్ సిబ్బంది, సీఆర్ఎస్ఎఫ్ అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- **మేడ్చల్ కలెక్టరేట్:** దమ్మాయిగూడ మున్సిపాలిటీ 12వ వార్డులో వనమహోత్సంలో భాగంగా ఇంటింటికి పండ్ల, పూల మొక్కలను అందజేయడంతో పాటు రోడ్డు ఇరుపక్కల మొక్కలను నాటి కౌన్సిలర్ పాండాల అనురాధ నీరు పోశారు.కార్యక్రమంలో నాయకులు యాదగిరి గౌడ్, కాలనీ నేతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పేదల బతుకులకు రక్షణేది ?



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంపీకి వినతిప్రతం అందజేస్తున్న కాలనీవాసులు

- కుక్కల దాడిలో బాలుడు మరణించడం కలిచివేసింది
- సీఎంకు బాధిత కుటుంబాన్ని పరామర్శించే సోయే లేదు
- ఎంపీ ఈటల రాజేందర్

జవహర్‌నగర్, జూలై 18: జవహర్‌నగర్‌లో పేద ప్రజలే నివసిస్తారని, ఇండ్లల్లో పారిశుధ్య పనులు, మేస్త్రీలు, అడ్డా కూలీలే జీవనం వెళ్ళదీస్తారని, ఇలాంటి పేదలు బతికే జవహర్‌నగర్‌కు రక్షణ లేకుండా పోయిందని, గంజాయి ఆగడాలు, పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ ఆదర్శనగర్‌కాలనీలో కుక్కల దాడిలో మరణించిన బాలుడు విహాన్ కుటుంబసభ్యులను ఫోన్‌లో పరామర్శించి, సంఘటనా స్థలాన్ని పరిశీలించిబాధిత కుటుంబసభ్యులతో ఎంపీ ఈటల మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ కుక్కల దాడిలో మరణించిన బాలుడి కుటుంబాన్ని పరామర్శించకుండా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటనలకే పరిమితం కావడం సిగ్గుచేటని, బాధిత కుటుంబసభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహేందర్‌యాదవ్, కమల్, రాజు, సంతోష్‌గుప్త, లికితయాదవ్, సన్నీ, లక్ష్మిరెడ్డి, శ్రావణ్,కాలనీవాసులు ఉన్నారు.

ఈటలకు మాజీ ఎమ్మెల్యే సన్మానం

ఉప్పల్: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ గురువారం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు బేతి సుభాష్‌రెడ్డి మర్యాద పూర్వకంగా ఈటలకు స్వాగతం పలికి పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శైలేష్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఫణీంద్, మహేష్‌కుమార్, శివ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

కూతురిపై అఘాయిత్యానికి పాల్పడిన తండ్రిరిమాండ్

పీర్జాదిగూడ,జూలై 18: తాగిన మత్తులో కన్నుమిన్ను కానక కన్న కూతురిపైనే ఓ తండ్రి అఘాయిత్యానికి పాల్పడిన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి (36) నగరానికి వచ్చి మేడిపల్లి సాయినగర్ కాలనీలో పదిహేను సంవత్సరాలుగా ఉంటూ స్థానికంగా లేబర్‌గా పనిచేస్తున్నాడు. భార్య వదిలి వెళ్లిపోవడంతో తన తల్లితో కలిసి ఉంటున్నాడు.అయితే కూతురు (12)ను హాస్టల్‌లో ఉంచి చదివిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితం కూతురికి జ్వరం రావడంతో ఇంటికి తీసుకొచ్చాడు.తన ఇంట్లో తల్లి లేని సమయంలో బుధవారం రాత్రి మద్యం మత్తులో కూతురిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. జరిగిన విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో భాగంగా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి గురువారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం..

మేడ్చల్, జూలై 18: అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు ఇందిరానగర్ కాలనీలో రూ. 10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను గురువారం చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుహాసిని, కో-అప్షన్ సభ్యులు మహబూబ్ అలీ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌లు నర్సింహారెడ్డి, సత్తయ్య, మాజీ వార్డు సభ్యులు రవిందర్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నార